17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 19 నవంబర్ 2023
పేజీలు : 14

# అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

## పోలీస్ అధికారులకు డిఐజి,పోలీస్ అబ్జర్వర్ ఠాగూర్ తాప


సమావేశంలో మాట్లాడుతున్న డిఐజి,పోలీస్ అబ్జర్వార్ ఠాగూర్ తాప

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(నవంబర్18): అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు డిఐజి,పోలీస్ అబ్జార్వర్ ఠాగూర్ తాప సూచించారు. 3లో

# తెలంగాణ ప్రజల ఆశయాలు తీర్చేది కెసిఆర్

## మంత్రి సబితాఇంద్రారెడ్డి




మహేశ్వరం,మేజర్ న్యూస్(నవంబరు18): తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశయాలను నెరవేర్చేది కేవలం కెసిఆర్ మాత్రమేనని బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆకాన్ పల్లి, గట్టుపల్లి, రామచంద్ర గూడ, పెండ్యాల, కల్వకోల్, దుబ్బచర్ల,సుభాన్ పూర్, అయ్యవారిపల్లి, దిల్వార్ గూడ జాండగూడ, గాంధీనగర్ తండా, కోళ్ల పడకల్, పోరండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్ షోలు, పాదయాత్రల ద్వారా ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ...మహేశ్వరం పల్లె పల్లెన.....గల్లీ గల్లీలో మార్మోగుతున్న బిఆర్ఎస్ అభివృద్ధి-సంక్షేమ నినాదాలు మరింత అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు..బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తాయి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ లో రైతుల ఉసూరు పోసుకు న్నారని, కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రంలో 3 గంటల విద్యుత్ ఇస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఎన్నికలు ముగిసి ఫలితాలు రాగానే మళ్ళీ ధరలు పెంచుతారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు. మిగతా 2లో



# ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటర్‌కు అందేలా చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి
- ధన్నారం,పలుసుమామిడి,సిద్దులూరు గ్రామాల్లో ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమం పరిశీలన





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్18): ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటర్ కు అందేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి బిఎల్ఓ లకు సూచించారు.ఈ నెల 30 న నిర్వహించే సాధారణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గం దన్నారం, పులుసుమామిడి, సిద్దులూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పోలింగ్ స్లిప్పుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో ఓటర్ స్లిప్పులతోపాటు ఓటర్ గైడ్, సి-విజిల్ కరపత్రాలను తప్పనిసరిగా అందించాలని బిఎల్ఓ లకు సూచించారు. మిగతా 3లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్, నీటి కష్టాలు తప్పవు

- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెల్లరేషన్‌దారులకు సన్నబియ్యం
- సంక్షేమాభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ గెలిపిస్తాయి
- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



చేవెళ్ల,(షాబాద్) మేజర్‌న్యూస్ (నవంబర్ 18) : బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. మిగతా 2లో

# వచ్చే ఎన్నికల్లో దుర్మార్గపు మల్లారెడ్డికి డిపాజిట్ గల్లంతు

- దమ్మాయిగూడ పేదలకు ఎన్ని డబుల్ బెడ్రూంలు తెచ్చావు...?
- ఏ నియోజక వర్గానికి పంచావు...?
- అందులో మీ వాటా ఎంత...!
- దళితబంధు పథకం, బీసీ బంధు ఎంతమందికి ఇచ్చావు...?
- గృహ లక్ష్మీ పథకం కాగితాలకే పరిమితమా...!
- పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకం
- కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్





కీసర, మేజర్ న్యూస్ (నవంబర్ 18): సోనియాగాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడబోయే ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం నాయకులు కార్యకర్తలు నడుం బిగించాలని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మిగతా 3లో

# భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి అభివృద్ధి సాధ్యం

-20వ డివిజన్ల కాంగ్రెస్, పార్టీ కాలనీవాసులు బిఆర్ఎస్ లో చేరిక -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన విజయలక్ష్మి, శ్రీధర్, గారాలపాటి యాదయ్య భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ న్యూ గాయత్రీ నగర్ 20వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఒంటేరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి నియోజకవర్గం అభ్యర్థి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో న్యూ గాయత్రీ నగర్ రోడ్డులో ఏర్పాటు చేసిన కాలనీలో ఆత్మీయ సమ్మేళనంలో పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా బిఆర్ఎస్ లో చేరిన శ్రీధర్ యాదయ్య మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులమై సబితా ఇంద్రారెడ్డి వెంట నడిచే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. కాలనీవాసుల కు బిఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీర్పేట్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు బైగళ్ళ బాలమణి, గౌరీ శంకర్, మేకల రవీందర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి ,అంజయ్య, డివిజన్ అధ్యక్షులు లంకల రమేష్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బాలరాజు, ప్రభాకర్ రెడ్డి, అర్జున్, కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, మల్లారెడ్డి, ప్రభాకర్ రావు, వెంకటయ్య, హరిబాబు, శాంతమూర్తి, లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో విద్యపట్ల ఆసక్తి, సమాజంపై అవగాహన పెంపుకు పుస్తకపఠనం దోహదం

– రెయిన్‌బో పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): శాస్త్ర, సాంకేతికత పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో చిన్నారి బాలబాలికల్లో విద్యపట్ల ఆసక్తి , సమాజంపై అవగాహన పెంపొందించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు పుస్తక పఠం ఎంతగానో దోహదం చేస్తుందని మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాల డైరెక్టర్ మంతాపురం జగన్ అన్నారు. చిన్నారి బాలబాలికల్లో క్రమశిక్షణ, విద్యపట్ల పట్టుదలను పెంపొందించేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులంతా శాయశక్తులా కృషిచేస్తున్నారని, తల్లిదండ్రులు సైతం తమ చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా మసులుకోవాలని ఆయన కోరారు. కొత్త బ్రాహ్మణపల్లి రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థుల ప్రయోజనార్థం విజయవాడ ఎం.ఎస్.కో బుక్స్ వారి సహకారంతో శనివారం పాఠశాలలో డైరెక్టర్ జగన్ సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలే కాక ఇతర సాహిత్య, సామాజిక, చరిత్ర, వికాస పుస్తకాలను అభ్యసించి జ్ఞానాన్ని పెంచుకునేందుకు వీలుగా విజయవాడకు చెందిన ఎం.ఎస్.కో బుక్స్ వారి సహకారంతో తమ పాఠశాలలో సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం సంచార గ్రంథాలయాన్ని సందర్శించి వివిధ రకాల పుస్తకాలను తిలకించి నచ్చిన పుస్తకాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకుమార్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్, నీటి కష్టాలు తప్పవు





**మొదటిపేజీ తరువాయి...** ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బొబ్బిలిగామ, కొమరబండ, కేశవగూడ, ముద్దెంగూడ, చర్లగూడ, ఎల్గొండగూడ, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు రూపొందించారని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతుబీమా, రైతుబంధు, 24గంటల ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 3వసారి అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందించనున్నట్లు చెప్పారు. ప్రతి మహిళా సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేలు, గ్యాస్ సిలిండర్ రూ.400లకే అందిస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల కేసీఆర్ బీమా పథకాని అమలు చేస్తుందని చెప్పారు. ఆసరా పింఛన్లు సైతం రూ.5వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల పాలనలో మహిళలు నీటి కోసం పడరాని పాట్లు పడ్డారని, బిందెలతో మహిళలు కిలో మీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకునేవారని, కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీళ్లు వస్తున్నాయని, కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లి నీటి కష్టాలు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు విని మోసపోయి ఘోసపడోద్దన్నారు. బీజేపీ అభ్యర్థి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి ఉందని, బీజేపీకి ఓటేస్తే మీ అమూల్యమైన ఓటు చెత్త కుప్పల్లోకి వెళ్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై ఎన్నో కేసులు ఉన్నాయని, హత్యరాజకీయాలు చేసే వ్యక్తులకు ఓట్లేస్తే పేదలకు కష్టాలు తప్పవని, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టుకోవద్దన్నారు. పదేళ్ల క్రితం చేవెళ్ల నియోజకవర్గం ఎట్లుండే....సీఎం కేసీఆర్ వచ్చాక ఎట్లుండే ప్రజలే గుర్తించుకుని ఓట్లు వేయాలని సూచించారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారం చేపడుతుందని, అధికారంలోకి వచ్చే కేసీఆర్ ప్రభుత్వానికే మీ ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ పేదలకు ఉపయోగపడే మేనిఫెస్టో రూపొందించారని, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు సైతం అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పట్టించుకుని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. సంక్షేమాభివృద్ధి పథకాలే మళ్లి బీఆర్ఎస్‌ను గెలిపించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆరే అవుతారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గూడూర్ నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, పొన్న నర్సింహ్మారెడ్డి, వెంకటయ్య, సహకార సంఘం వైస్ చైర్మెన్ మద్దూర్ మల్లేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, టీఎల్ఎఫ్ జిల్లా లీగల్‌అద్వైజర్ పీసరి సతీష్‌రెడ్డి, సర్పంచులు అర్చన, కవిత,చంద్రశేఖర్, నర్సింహ్మారెడ్డి, జంగయ్య, పుష్పమ్మ, ఎంపీటీసీలు మధుకర్, నాయకులు రాజేందర్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, దర్శన్, నర్సింలు, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# బీజేపీతోనే బడుగుల బ్రతుకులు బాగుపడతాయి

– రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : బీజేపీతోనే బడుగుల బ్రతుకులు బాగుపడతాయని ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి అందె బాబయ్యను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి అందె బాబయ్య సతీమణి కిష్టమ్మతో కలిసి పట్టణంలోని ఈశ్వర్‌కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగించే బీజేపీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నేడు ప్రజల ముందుకు వచ్చాడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అన్ని వర్గాలు ఏకమై ఉద్యమం చేసి ప్రాణ త్యాగాలు చేస్తే కేసీఆర్ అధికారాన్ని చేపట్టి అన్ని వర్గాలను నట్టేట ముంచారన్నారు. బీజేపీని ఆదరించి గెలిపిస్తే కేంద్రం నుంచి నేరుగా నిధులుతీసుకొస్తామని, అటు కేంద్ర నిధులు, ఇటు రాష్ట్ర నిధులతో ప్రగతి మరింత ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, కేసీఆర్ అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజలకు న్యాయం చేసే పార్టీ బీజేపీ అని, ప్రజలు బీజేపీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మశ్చలం మురళీ, చెట్ల వెంకటేష్, పెంటయ్య, ప్రవీణ్, అందెల సందీప్, విష్ణు, శ్రీనాథ్, సుబ్రమణ్యం, వివేక్, అభిలాష్, రమణ, హరీష్, సాయి,పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆశయాలు తీర్చేది కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి...** మహేశ్వరం నియోజకవర్గములో రైతు బంధు పథకం ద్వారా ఇప్పటివరకు 389 కోట్లు,రైతు భీమా ద్వారా 24 కోట్లు,రుణమాఫీ క్రింద 87 కోట్లు ,ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కెఎల్ఆర్ గెలుపు కోసం సతీమణి విజయరెడ్డి ప్రచారం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 180: మండలంలోని అమీర్ పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి తరఫున వారి సతీమణి విజయ రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ అధ్యక్షులు గల్లా శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర చంద్రమోహన్, గాజుల ఆనంద్, గళ్ళ అనిల్, సురేష్, లడ్డు, ఉప్పరి రామ్, శివ, శ్రీశైలం మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

## ★పోలీస్ అధికారులకు డిఐజి, పోలీస్ అబ్జార్వర్ ఠాగూర్ తాప



సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃఅసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు డిఐజి,పోలీస్ అబ్జార్వర్ ఠాగూర్ తాప సూచించారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అధ్యక్షతన జిల్లాలోని పోలీస్ అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన హజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..... అసెంబ్లీ ఎన్నికలు దగ్గరలో ఉన్నందున పోలీస్ అధికారులు అందరూ కష్టపడి పని చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలన్నారు. ఎంసీసీ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటిస్తూ,ఎంసీసీ నిబంధనలు పాటించని వారి పట్ల చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి-విజిల్ లో వచ్చె పిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలని ఆయన సూచించారు.సరియైన ఆధారాలు లేకుండా తరలిస్తున్నా డబ్బులను సిజ్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరు కలసి పని చేసి ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా చూడాలని పేర్కోన్నారు.ఇతర రాష్ట్రాల నుండి కుడా మరిన్ని పోలీస్ బలగాలు ఎన్నికల గురించి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్బంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలలో పోలీస్ అధికారులు చేయాల్సిన, చేయకూడని పనులు గురించి, జిల్లాలోని ప్రతి ఒక్క పోలీస్ అధికారి నిబద్దతాతో పని చేసి జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకోని రావాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలలో బైండోవర్, అర్మ్స్ డిపాజిట్,ఎన్‌బిడబ్ల్యూఎస్ వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలలో సీసీటీవీలు ఏర్పాటు చేసి కామాండ్ – కంట్రోల్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ప్రతి ఒక్కరు పోలింగ్ స్టేషన్ లు, రూట్ మొబైల్ లు, సున్నితమైన గ్రామాలు, ప్రతి విషయం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చె పోలీస్ సిబ్బందికి సదుపాయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తూ వారితో సమన్వయంతో కలసి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాండూర్,పరిగి,వికారాబాద్ డీయస్పీలు శేఖర్ గౌడ్, కరుణాసాగర్‌రెడ్డి,నర్సింలు, జిల్లా వర్టికల్ మానిటరింగ్ డీఎస్పీ జానయ్య, సీఐలు,ఎస్ఐలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో దుర్మార్గపు మల్లారెడ్డికి డిపాజిట్ గల్లంతు

## ★ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



రోడ్డు షోలో పాల్గొన్న ప్రజలు

**మొదటిపేజీ తరువాయి...** శనివారం ఈ నెల 30న జరుగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ...జోరుగా కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు గోగుల సరితా కలిసి, మేడ్చల్ నియోజకవర్గం మున్సిపల్ అధ్యక్షులు రామారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి లతో కలసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమములో పాల్గొని వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... బీఆరెస్ ప్రభుత్వం ఏర్పడిన గత 10 సంవత్సరాలలో పెరిగిందేమైనా ఉందీ అంటే అది అవినీతి మాత్రమేనని, త్యాగాలు చేయని కుటుంబానికి అధిక సంఖ్యలో పదవులు ఎందుకు అని , రాష్ట్ర ఏర్పాటులో అమరులైన కుటుంబానికి ఒక పదవీ కూడా ఇవ్వలేదని, స్వీట్లు పంచినట్లు ఇంట్లో కొడుకు,అల్లుడు,కూతురు,సడ్డకుడి కొడుకు,వారి సామాజిక వర్గానికి పదవులు పంచారని రాష్ట్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. పైన కేసీఆర్ ని స్పూర్తిదాయకంగా తీసుకోని ఇక్కడ మంత్రి చామకూర మల్లారెడ్డి కూడ ఆయన దారిలో నడుస్తున్నారని ఎద్దేవా చేశారు.ఇలాంటి అవినీతి మల్లారెడ్డి ని ఈ ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కకుండా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటి తో గెలిపించాలని కోరారు. మల్లారెడ్డి అవినీతి లోనే కాదు భూదాహం,ధన దాహం ఎంత ఉంది అంటే, పూలు, పాలమ్మిన, బోర్ వెల్ నడిపిన, ఎన్ని కాలేజీలు,ఆస్పత్రులున్న పొద్దు ఎరుగని బిచ్చగాడిలా రోజు నియోజకవర్గ పరిధిలో తిరుగుడు అందిన కాడికి దోచుడు తప్ప, ఈ ఐదేళ్లలో ఆయన స్వంత ఎమ్మెల్యే నిధులు ఒక మున్సిపల్ కు ఉన్న బడ్జెట్ లో సగం కూడా మేడ్చల్ కు తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నియమించుకున్నట్లు పార్టీలో ఒక్కరిని కూడా నియోజకవర్గ స్థాయి నాయకులు గా ఎదగానీయకుండా,మూడు మండలాలు ఒక కొడుకు,మరో మూడు మండలాలు ఒక కొడుకు కు పార్టీ ఇంచార్జ్ భాద్యతలు అప్ప జెప్పి పార్టీ నాయకులను ఎదగానీయకుండా చేస్తున్నాడని పేర్కొన్నారు.అందుకే బీఆరెస్ పార్టీ నాయకులు ఈ అహంకారానికి చెల్లు బాటు చేస్తూ కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు. దమ్మాయిగూడ పేదలకు ఎన్ని డబుల్ బెడ్రూంలు తెచ్చావని,ఏ నియోజక వర్గానికి పంచావని ఆరోపించారు.అందులో మీ వాటా ఎంత... అని నిలదీశారు. నక్కా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... దళితబంధు పథకం,బీసీ బంధు ఎంతమందికి ఇచ్చావని,గృహ లక్ష్మి పథకం కాగితాలకే పరిమితం చేసి, నమ్మక ద్రోహం చేశావని పేర్కొన్నారు.ప్రజలారా చేయి గుర్తు కు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని, అవినీతి ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని కోరారు. దమ్మాయి గూడ ప్రజలు విజ్ఞులని మంచి చెడు ఆలోచించి ఓటు వేస్తారని,ఈ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చిన పాపనపోలేదని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకం ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ ల ప్రతినిధులు,సీనియర్ నాయకులు,భారీ ఎత్తున మహిళలు, వృద్ధులు, ప్రజానీకం పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్‌లు ప్రతి ఓటర్‌కు అందేలా చూడాలి

## జిల్లా ఎన్నికల అధికారి,

## కలెక్టర్ నారాయణ రెడ్డి



ధన్నారం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

ప్రతి ఇంటిలో ఓటర్ స్లిప్పులతోపాటు ఓటర్ గైడ్, సి-విజిల్ కరపత్రాలను తప్పనిసరిగా అందించాలని బిఎల్ఓ లకు సూచించారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ముందు ఓటర్ స్లిప్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకువెల్లాలని ఓటర్ల తెలియజేయాలని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పులు అందలేదు అనే ఫిర్యాదు రాకుండా జాగ్రత్తతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్, ఫ్యాన్, టాయిలెట్స్‌తో పాటు నీటి సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, సెక్టోరల్ అధికారి అర్చన, బిఎల్ఓ లు ఉన్నారు.పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఉపాధ్యాయులను కలెక్టర్ నారాయణ రెడ్డి అడిగి తెలుసుకొని పరిశీలించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన హన్మాపూర్ గ్రామ బీజేపీ బూత్ ప్రెసిడెంట్ లొంక మహిపాల్

- బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃహన్మాపూర్ గ్రామ బీజేపీ బూత్ ప్రెసిడెంట్ లొంక మహిపాల్ తన అనుచరులతో కలిసి శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా వారికి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ఎసిఎస్ చైర్మన్ ద్యావరీ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ వెంకట్, రమాకాంత్, అఖిల్, ప్రభు ప్రవీణ్, శ్రీను, నర్సిములు తదితరులున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మామ జగన్నాథ్ రెడ్డి...



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబరు 18): కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మామ జగన్నాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన జగన్నాథ్ రెడ్డి శనివారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో టిపిసిసి అధ్యక్షుడు, కాం గ్రెస్ పార్టీ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.రేవంత్ రెడ్డి, పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏ.తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్బంగా ఆయనను పార్టీ కండువాతో వారు ఆహ్వానించారు.

# వెంకటేశ్వర కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణీ సబితా ఆనంద్



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణీ సబితా ఆనంద్.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃవికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో శనివారం రాత్రి ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ సతీమణీ డా.సబితా ఆనంద్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి ఆనంద్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రకళ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేక చంద్ర శేఖర్ రెడ్డి,కౌన్సిలర్ రామస్వామి, నాయకులు శ్రీనివాస్ గౌడ్,జోన్నల రవిశంకర్, తదితరులున్నారు.

# నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలి

-బీజేపీతోనే దేశ భద్రతకు రక్షణ : మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్న నియోజకవర్గ ఇంఛార్జీ సందీప్ దుర్వే

-పట్నంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం.





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ 23 : తెలంగాణలో కొనసాగుతున్న నిరంకుశ దొరల పాలనకు చరమగీతం పాడి బీజేపీకి పట్టం కట్టాలని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంఛార్జీ సందీప్ దుర్వే అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్‌కు మద్దతుగా ఆయన శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బొంగ్లూర్, కమ్మగూడ, ఆదిబట్ల, మమ్మరాజుగూడ, కొంగర కలాన్, కొంగర కలాన్ తండా, సాహెడ్‌గూడ, ఎంపీ పటేల్‌గూడ, మండళ్‌పల్లి, మలిశెట్టిగూడ, రాందాస్‌పల్లి గ్రామాల్లో బీజేపీ ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ నిర్వహించిన రోడ్ షో, ఇంటింటి ప్రచారానికి ప్రజల బ్రహ్మరథం పట్టారు. బాణాసంచా పేల్చి డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు, యువకులు పెద్దెత్తున పాల్గొని నోముల దయానంద్ గౌడ్‌కు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఇంటింటికి బీజేపీ- బుక్‌లెట్‌ను సందీప్ ఆవిష్కరించి ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సందీప్ దుర్వే మాట్లాడుతూ తెలంగాణలో రాచరిక వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు. ప్రజా పాలన మరిచి ఫాంహౌజ్‌కు పరిమితమైన సీఎం కేసీఆర్‌కు ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు బనాయిస్తు నియంత పాలన సాగిస్తున్నారన్నారు. దోపిడి అన్యాయం ఎక్కువ రోజులు రాజ్యమేలవని ఈ ఎన్నికల్లో ప్రజలు నిరూపించాలని కోరారు. బీజేపీతోనే దేశ భద్రతకు రక్షణ అన్నారు. దేశంఓ ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరిచి తెలంగాణలో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అనంతరం అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ది దళారుల రాజ్యమని, సీఎం కేసీఆర్ నయా హిట్లర్ లా తెలంగాణకు దాపురించారని, బీఆర్ఎస్ శిలా పలకాలకే పరిమితమైనదని, స్కూల్స్ లో కనీసం యూరినల్స్ దిక్కులేవని, ఇంకా ఏ మొహం పెట్టుకొని బీఆర్ఎస్ వాళ్ళు ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వమంటే గొర్రెలు, బర్రెలు, బంధులు ఇస్తూ యువత జీవితాల్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి చెప్పిందే చేస్తుందని, చేయగలిగేదే చెబుతోందని, ఓట్ల కోసం అలవికాని హామీలివ్వదని అన్నారు. బిజెపికి వేసే ఓటు దేశం కోసమని తెలిపారు. నవంబర్ 30 న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని బిజెపి ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వనపర్తి జిల్లా ఇంఛార్జ్ బోసుపల్లి ప్రతాప్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అర్జున్ రెడ్డి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు దరావత్ శ్రీనివాస్ నాయక్, ఆదిబట్ల మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు వీరాస్వామిగౌడ్, నాయకుడు మల్లెల దేవేందర్, కార్యకర్తలు పెద్దెఎత్తున పాల్గొన్నారు.

# కేఎల్ఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

బూత్ కమిటీ సమావేశంలో దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్18):మహేశ్వరంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ లో శనివారం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా వాసవి కాలనీ లో దేప భాస్కర్ రెడ్డి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ప్రజలందరూ మద్దతు తెలపాలని,కుటుంబ నియంత పాలనకు చరమగీతం పాడాలని కోరారు.చేయి గుర్తుకు ఓటేసి మహేశ్వరంలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పున్న గణేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్, మణికంఠ, శ్రవణ్, శ్రీధర్,కృష్ణ, ఇస్మాయిల్,ఇమ్రాన్, రాజు నాయక్, ప్రేమ్ నాయక్, భాస్కర్ నాయక్, ఇస్మాయిల్, సలీం, జావేద్,రేణుక, శైలజ, స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు 50మంది గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని నారాయణగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ బాల మోని వెంకటయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు సుద్ధపల్లి సర్పంచ్ , మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అవురుపల్లి గ్రామస్థులు, నాయకులు రమేష్, చింతకింది శేఖర్, నాప్ప బీరయ్య, సొంటె రమేష్,, బన్నె యాదయ్య, చిక్కల కృష్ణయ్య, సొంటె యాదయ్య, బుదరం మల్లయ్య, బన్నె రాములు, బన్నె జంగయ్య, బన్నె పర్వతాలు, దేవుని కృష్ణయ్య,చిన్న కొమురయ్య, సొంటె రమేష్,, బన్నె యాదయ్య, దూల్ల యాదయ్య, చింతకింది పర్వతాలు తదితరులున్నట్లు వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు.

# సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే యాదయ్య హ్యాట్రిక్ పక్కా

-అందుబాటులో ఉండే యాదయ్యను గెలుపించుకుందాం -రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ రావాలి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) ః నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే కాలె యాదయ్యను గెలుపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున చేవెళ్ల మండల పరిధిలోని గుండాల, సాయిరెడ్డిగూడ, లక్ష్మిగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. 70ఏళ్లలో జరగని అభివృద్ధి 10ఏళ్లలో చేసిన చూపించిన కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని సూచించారు. ప్రజలు ఆశీర్వాదించి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని అర్హులైన దళితులందరికి దళితబంధు, మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ. 3వేలు, తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి రూ. 5లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని, కళ్ల ముందు జరిగే అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటే వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, సర్పంచులు జహంగీర్, వెంకటేశంగుప్తా, మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, విజయలక్ష్మినర్సింలు, నరహరిరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మెన్ బి.నర్సింలు, మాజీ వైస్ చైర్మెన్లు మాసన్నగారి మాణిక్యరెడ్డి, బ్యాగరి నర్సింలు, డైరెక్టర్లు వెంకటేష్, ఫయాజ్, కృష్ణ, మాజీ సర్పంచులు పాండుగౌడ్, రాంచెంద్రయ్యగౌడ్, చేవెళ్ల పట్టణ అధ్యక్షులు జూకన్నగారి జైపాల్‌రెడ్డి, నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి,గంగిడి శ్రీరాంరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, మంగలి యాదగిరి, మద్దెల చింటు, మద్దెల జంగయ్య, కొజ్జెంకి దర్శన్, శేరి రాజు, సామ రంగారెడ్డి, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీ



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) : ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవసరమైన ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ను పీరంచెరువు, హైదర్‌షాకోట్, బండ్లగూడ ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శరత్‌చంద్ర పాల్గొని స్లిప్‌లను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. ప్రజలు ఓటు అనే హక్కుతో సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చన్నారు. ప్రజలు ఓటర్ స్లిప్ తీసుకొని ఓటు హక్కును సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్, ఆఫీసర్లు, సెక్టారల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి ప్రజల నుంచి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తుందని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మి ప్రవళిక కిరణ్ తెలిపారు. శ నివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని 9 వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మి ప్రవళిక కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా విశ్వసిస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ భారీ మెజారిటీని పొందడం ఖాయంగా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందని, ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి..

# ప్రతి సమస్యను పరిష్కరిస్తా...

- బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్కతల,ఆర్కతల గ్రామాల్లోని పేదల భూములు లాక్కుని వారిని నడిరోడ్డుపై పడేశారు
- వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి,మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్
- మొమిన్‌పేట మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రసాద్ కుమార్



మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని పాత కోల్కొంద, కొత్త కోల్కుంద,రావులపల్లి, అమ్రాధికాలన్, మేకవనంపల్లి, బూరుగుపల్లి, రాళ్లగుడిపల్లి తండా, లచ్చనాయక్‌తాండ, కాస్లాబాద్ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మేకవనంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నేతలు ప్రసాద్ కుమార్‌కు ఘనంగా గజమాలతో కాంగ్రెస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర భవిష్యత్తును మార్చే 6 గ్యారంటీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పేదలకు ఇచ్చిందన్నారు. మాయ మాటలు చెప్పి రెండుసార్లు అధికారం కైవసం చేసుకున్న కేసీఆర్ ఈ పదేళ్లలో ఒకరికి కూడా ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని అన్నారు. నియోజకవర్గంలోని ఎన్కతల, అర్కతల మధ్యలో వందల కోట్ల రూపాయల నిరుపేదల భూములను అమ్ముకొని వాళ్ల బ్రతుకులు రోడ్డుపైన పడేసిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కింది అన్నారు. పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న విశ్వాసంతో ఈనెల 30న జరగబోయే ఓటింగ్‌లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బి ఆర్ ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ మా యమాటలు మాయా పథకాలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. నన్ను గెలిపించి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపి ఓగు మల్లయ్య, సురేందర్, సుభాష్ గౌడ్, మైపాల్ రెడ్డి, చంద్రన్న,మల్లారెడ్డి,వేమారెడ్డి, సర్పంచ్ కోనింటి సురేష్, గిరి సింగ్, మహేందర్ చారి,రామకృష్ణారెడ్డి,ఆంజనేయ రెడ్డి, సిరాజుద్దీన్, కరణం లక్ష్మీ నారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ కుమార్‌ను గజమాలతో సత్కరిస్తున్న ప్రసాద్ కుమార్.



మహిళలతో ప్రసాద్ కుమార్.

# తాండూరు నియోజకవర్గంకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం

- ఇక్కడి వనరులను దోచుకోడానికే ప్రాధాన్యత ఇచ్చారు
- ఎక్కడ చూసినా భూ కబ్జా లు,అక్రమ వసూలు, దౌర్జన్యాలు చేశారు
- తాండూరులో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం
- ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడి



ఎన్నికల ప్రచార సభ్యలో మాట్లాడుతున్న అభ్యర్థి మనోహర్ రెడ్డి.



తాండూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః తాండూరు నియోజకవర్గంలో ఇక్కడి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని, పాత నిధులతో చేసిన అభివృద్ధి పనులనే నేను సాదించానని గొప్పలు చెప్పుకోవడం విడ్డురంగా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ తాండూరు అభ్యర్థి మనోహర్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు పట్టణంలోని సాయిపూర్‌లో గలా ఆంజనేయ స్వామి టెంపుల్‌లో ప్రత్యేక పూజలు చేసి పాత గుడి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉన్నదని,కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి సమకూరుతున్నదని ఆయన గుర్తుచేశారు. ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేయలేదని, పాత నిధుల నుండి చేసిన అభివృద్ధినే తాను చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడని, చాలా చోట్ల అభివృద్ధి పనులు పూర్తికాక మధ్యలోనే ఆగిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, ఆయన అనుచరులు భూ కబ్జాలు చేయడం,అక్రమ వసూళ్లు,దౌర్జన్యాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మనోహర్ రెడ్డి మండిపడ్డారు. తాండూరు ప్రాంతం చాలా మంచి ప్రాంతం అని ఇక్కడ అల్లకల్లోలాలు చేయడం వారికి అలవాటుగా మారిందని ఆయన అన్నారు. తాండూరులో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబానికే లాభం చేకూరిందని, ఎమ్మెల్యే గెలుపొందగానే కోట్లాది రూపాయలతో రాజభవనం లాంటి ఇల్లును ఎలా నిర్మించుకున్నాడాని,ఎక్కడి నుండి నిధులు వచ్చాయని మనోహర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలు నిలదీయక పోతే మునుముందు వారి అరాచకాలు,దౌర్జన్యాలు పెరిగిపోతాని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో గల్లిగల్లీకి బెల్ట్ షాపులు వెలిసాయని అభివృద్ధిని మాత్రం పూర్తిగా విస్మరించారని ఆయన అన్నారు. కొట్లాడి తెచ్చుకు న్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి,తాండూరులో రోహిత్ రెడ్డి కుటుంబానికే లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీంలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, అధికారంలోకి రాగానే అన్ని స్కీం లను పకడ్బందీగా అమలు చేస్తామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అవినీతి,అరాచకాలకు చమరగీతం పాడుదమని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి సునీత సంపత్,నేతలు:శ్రీనివాస్ రెడ్డి,నర్సింహులు, బాల్ రెడ్డి,రావూఫ్,నీరజ బాల్ రెడ్డి,రత్నమాల,మాధవి,సౌజన్య,ప్రభాకర్ గౌడ్,బాతుల వెంకట్,సంతోష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తాండూరులో ఈ నెల 24వ తేదీన ప్రారంభోత్సవం కానున్న వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్

- విశాలమైన ప్రాంతంలో నిర్మాణమైన కన్వెన్షన్
- అందరికీ ఆహ్వానం తెలిపిన విఠల్ నాయక్



ప్రారంభోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు కార్డు ఇస్తున్న విఠల్ నాయక్.

తాండూరు,మేజర్ న్యూస్(నవంబర్ 18)ః తాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ కాలనీలో అన్నీ సౌకర్యాలతో నిర్మించిన వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ఈ నెల 24వ తేదీన శుక్రవారం నాడు ప్రారంభించనున్నారు. ఈ కన్వెన్షన్ హాల్ యాజమని ఐన తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నీ సౌకర్యాలతో కూడి నూతన డిజైన్‌తో అందచందంగా నిర్మించారు. విశాలమైన ప్రాంతంలో నిర్మించడంతో ఈ కన్వెన్షన్ హాల్ అందరినీ ఆకట్టుకుం టుంది. ప్రారంభోత్సవానికి రావాలని శనివారం నాడు తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి కార్డు అందజేశారు. తాండూరు పట్టణం తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి ఈ కార్డులను అందజేశారు.

## పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ః పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో ఉప సర్పంచ్ పార్వతమ్మ మరియు వార్డు సభ్యులు 20 మంది బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నాయకులు కార్యకర్తలు,మరియు పెద్దేముల్ గ్రామ ఉప సర్పంచ్ నల్లా శ్రీనివాస్ రెడ్డి, కోట్ పల్లీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్ల వెంకట్ రెడ్డి మరియు వార్డు సభ్యుల సుమారు వంద మంది ముస్లిం యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారిని మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.....

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని, కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు నచ్చా యని తెలిపారు. మీరందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారా సింగ్,మహిళా అధ్యక్షురాలు శోభా రాణి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు రియా జ్, డీసీసీబి మాజీ చైర్మెన్ లక్ష్మారెడ్డి,తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంకా నర్సిం హులు,నల్ల ఎల్లా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ్ రెడ్డి,జితేందర్ రెడ్డి,డి వై నర్సింహులు ఉన్నారు.

## గాజీపూర్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం



పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ః పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో నూతనంగా ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ సంద్భంగా సీతా రాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన హుబ్లీ రేణుక నరేష్ దంపతులు మరియు హరీశ్వర్ రెడ్డి, సంధ్య దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణమనంతరం కాంట్రాక్టర్ హుబ్లీ నరేష్ గ్రామస్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కసిరెడ్డికి మద్ధతుగా ముమ్మరంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలతో పాటు మండల కేంద్రంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్ధతుగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముమ్మరం చేశారు. ఈ మేరకు శనివారం మాడ్గుల మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ 232లో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల 4వ వార్డుసభ్యురాలు అలివేలు యాదయ్య , నాయకులు కోనాపురం రాజు,గండికోట కుమార్,.వరికుప్పల యాదయ్య, దేరంగుల మహేష్ , దేరంగుల లింగం, గండికోట నర్సింహ్మా, వరికుప్పల లింగం, ఎరుకలి శివ, చిక్కుడు శేఖర్, చిక్కుడు మధు, పులికంటి శివ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాడ్గుల 234 పోలింగ్ బూత్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటగిరి, హుస్సేన్, కోనాపురం రమేష్, సూధిని గోవింద్‌రెడ్డిల ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన సంక్షేమ పథకాలతో పాటు కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటువేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేసి అవకాశం ఇద్దాం..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః బిజెపికి ఓటు వేసి అవకాశం ఇద్దామని మున్సిపల్ వైస్ చైర్మన నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్, బిజెపి నాయకులు నరేందర్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులతో కలిసి అల్జాపూర్, బాపూజీనగర్, వైఎస్ఆర్ కాలనీ మరియు నెక్నాంపూర్‌లో రాజేంద్రనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జి టి.అంజన్‌కుమార్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, నాయకులు పి.సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన, శ్వేత, కో అప్షన్ మెంబర్ సిద్ధప్ప, లక్ష్మి, మాజీ ఎంపిటీసి ఎమ్. రాఘవరెడ్డి, వేణు, న ర్సింగరావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్యాచారి, రవికాంత్‌రెడ్డి, ఇంద్ర, అనిత, సంగీత, ప్రతాప్‌రెడ్డి, శంకర్‌సింగ్, జె.మహేష్, నరసింహ, శివరాంరెడ్డి, దిలీప్ కక్కడ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ గడ్డపైన కాషాయపు జెండా ఎగరాలి

**గ్రామాలలో బిజేపి ఎన్నికల ప్రచారం జోరు**

**భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 18) : జరగబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ గడ్డపై బారతీయ జనతాపార్టీ జెండా ఎగరడం ఖాయమని షాద్‌నగర్ బారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య, అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోరి పాత ఆగిర్యాల, ,కొత్త ఆగిర్యాల, వెంకిర్యాల, లక్ష్మీదేవిపల్లి, గంగన్నగూడ గ్రామాలలో బిజేపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా అందె బాబయ్య మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో బిజేపి పార్టీతోనే అభివృద్ధి సాద్యం అవుతందని వివరించారు. వివిద పార్టీలు నాయకుల మాయ మాటలు నమ్మవద్దని సూచించారు. అవినీతి పాలనను అరికట్టాలని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజేపి అధికారంలోకి రావాలని తెలిపారు. ప్రజలందరు బిజేపి పార్టీకి ఓటు వేసి అధిక మేజారిటి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎల్మిచర్ల సర్పంచ్ కుమ్మరి భూపాలచారీ, అశోక గౌడ్, కొమరబండ శ్రీశైలం, లక్ష్మీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ, లింగం, నర్సింలు

# కాంగ్రెస్,బిజెపి హామీలు నమ్మి మోసపోవద్దు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదు..**

**పోరెడ్డి ధర్మారెడ్డి, పలుగు చెరువు మహేష్**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 18):కాంగ్రెస్,బిజెపి నాయకులు చెప్పే దొంగ హామీలు నమ్మి మోసపోవద్దని రాజేంద్రనగర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పోరెడ్డి ధర్మారెడ్డి, పలుగు చెరువు మహేష్ తెలిపారు.రాజేంద్రనగర్ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను వివరిస్తూ శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి, పలుగు చెరువు మహేష్ లు మాట్లాడుతూ...పని చేసిన వారికే ఓటు వేసి అభివృద్ధిని నిరంతరం కొనసాగించుకోవాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ హయాంలో పెద్దగా అభివృద్ధి జరుగలేదని, తొమ్మిదేళ్ల భారాస పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్లిందని చెప్పారు..ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారి గెలవడం తథ్యమన్నారు.భారాస అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామ ఇంద్రపాల్ రెడ్డి,యాదమ్మ యాదవ్,వినాయక,ప్రీతం రాజు,రాపోలు సత్తయ్య,రఘుగౌడ్,రఘు ముదిరాజ్,కిరోసిన్ రాజు,మంజుల,పచ్చ శ్రీనివాస్,అక్కిరాజు సుబ్బా రావు,వీర్లపల్లి మహేష్ చలసాని విష్ణు మూర్తి,సామ సాయిగౌడ్, సుజాతగౌడ్,సుమలత,జుబేదా,అండాలు,సుల్తానా,యశోద,అంజమ్మ,చంద్రకళ,కళావతి,వసంత, నజియా,సునీతా,ముజమ్మిల్,అహ్మద్,కోరని రవీందర్,నరేష్ యాదవ్,పట్నం నరేష్ దేవదాస్,కోరని శ్రవణ్ ,భాను ప్రసాద్,అనుముల జాన్ పాల్,రజిని కాంత్ గౌడ్,సాయి రామ్ గౌడ్, రంజన్,తానేష్,శ్రీవర్ధన్ రెడ్డి,రాజు గౌడ్,నందిగామ నర్సింహా,ఉమర్,మాధవులు,దయానంద్ గౌడ్,బడంగ్ పెట్ భుజంగంరెడ్డి,శాంతికుమార్,శివా గౌడ్,బండ్ల నరేందర్,మలాకి ప్రమోద్,పి. మహేందర్,వడ్లకొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన ఎలికట్ట గ్రామస్తులు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామస్తులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి ప్రతాప్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజలకు చేసిందేమీలేదని, మాయమాటలతో మభ్య పెడుతూ కాలం వెళ్లదీస్తున్నారన్నారు. అమరుల ఆశయాలపై ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేల కుటుంబాలే బాగుపడ్డాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. నియోజకవర్గంలో పాలకుల వ్యవహార శైలీపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి వీర్లపల్లి శంకర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు రాజు, వెంకటేష్‌గౌడ్, బల్వంత్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, శర్వలింగం, మధుకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడేది కాంగ్రెస్

**-కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం**

**-కేసీఆర్ మాయమాటలకు మోసపోవద్దు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) ః కేసీఆర్ మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీం భరత్ తరపున మండల పరిధిలోని ఊరెళ్ల, మొండివాగు గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేసీఆర్ మాయమాటలతో ప్రజలు పదేళ్లు మోసపోయారని,మరోసారి నమ్మి మోసపోతే మరో ఐదేళ్లు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆనందంగా జీవిస్తారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మహిళలందరికి ప్రతి నెల రూ.2500 అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటి పథకాలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఇద్దరికి పింఛన్లు, వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి భీం భరత్‌ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, చేవెళ్ల సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డైరెక్టర్ పాటి దామోదర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఊరెళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, నాయకులు దేవేందర్,సతీష్, శ్రీకాంత్, రాము,ప్రవీణ్ ఉన్నారు.

# పథకాలు అందిస్తూ పనులు చేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించండి

- ఎమ్మెల్యే,బిఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్
- మొమిన్‌పేట మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆనంద్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఆనంద్.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃపథకాలు అందిస్తు పనులు చేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్నే మరోసారి దివించాలని బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ ప్రజలను కోరారు. శనివారం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సయ్యద్ అల్లీపూర్,ఇజ్రా చిట్టెంపల్లి, కేసారం, ఎన్కెపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు,కార్యకర్తలు.

మాట్లాడుతూ....మొదటి క్రమసంఖ్యలో ఉన్న కారుకు ఓటేసి గెలిపించలన్నారు. 400 కె గ్యాస్ సిలిండర్, ఆనాడు అర్ధరాత్రి నుండి కరెంటుకు, నీళ్లకోసం పడ్డ అవస్థలకు అంతం చూపించి, అందరివాడై ఆదుకుంటున్న కెసిఆర్ సార్ సర్కార్ ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, పి ఎ సి యస్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, సొసైటీ ఉపద్యక్షుడు బాబు రెడ్డి, సర్పంచులు సత్తి రెడ్డి, కాశీనాథ్, నర్సింలు, అంతమ్మ, నాయకులు మండల రైతు బంధు అధ్యక్షులు అజీజ్ మాజీ జెడ్పిటిసి మల్లారెడ్డిబిచ్చన్న, మల్లయ్య, మహిపాల్ రెడ్డి, మహిపాల్, సాయన్న, లక్ష్మయ్య, అనంతయ్య,ఆయ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్యారషూట్ క్యాండేట్ మనోహర్ రెడ్డి

- మా గ్రామంలో పైలెట్ రోహిత్ రెడ్డి హయాంలో భారీ అభివృద్ధి జరిగింది
- నీవు తలపడుతున్నది ఒక ఛాంపియన్‌తో అని...మా గ్రామం ఒక కుటుంబం అని నీలాంటి వారికి భయపడేది లేదు
- ఒక చిట్టి రాసిస్తే చదివే నీకు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదు
- రేగొండి సర్పంచ్ హైదర్ వెల్లడి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రేగొండి సర్పంచ్ హైదర్.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃతాండూరు మనోహర్ రెడ్డి ప్యారషూట్ క్యాండెట్ అని రేగొండి సర్పంచ్ హైదర్ తెలిపారు. శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని రేగొండి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ హైదర్ విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్ మాట్లాడుతూ.... తాండూరు కు మనోహర్ రెడ్డి ప్యారా షూట్ లీడర్ అని,మా గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత మీకు లేదని,రోహిత్ రెడ్డి హయాంలో నే మా గ్రామ అభివృద్ధి జరిగింది అని,రోహిత్ రెడ్డి వొక ఛాంపియన్ అని,తనతో తలపడం నీ వల్ల కాదని,ఒక చిట్టి రాసేస్తే అది చదివే నికు ప్రజలు ఓట్లు వేయరు అని, మాది బిఆర్ఎస్ కుటుంబం అని,దానిని విడదీయాలని ప్రయాయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఒక గ్రామానికి వచ్చే ముందు ఆ గ్రామంలో సర్పంచ్ ఎవరు ఉప సర్పంచ్ ఎవరు అని తెలుసుకొని రావాలని,మా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నాడు అని,మా గ్రామంలో వొక కోటి 50 లక్షల అభివృద్ధి పనులు జరిగాయని,అది తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. తాండూరు లో మళ్ళీ పైలెట్ రోహిత్ రెడ్డి గెలుపు ఖాయం అని,తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లలిత,మాజీ సర్పంచ్ విజయమ్మ ,మాజీ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు అంజి,అమృత, జగ్గమ్మ,నాయకులు చంద్రయ్య, డి.చంద్రయ్య, పద్మమ్మా,మల్లేష్, సాయిలు,మల్లేష్ గౌడ్, కే .సాయిలు ,మహేష్, డి.వెంకటయ్య, నగేష్ ,ఎస్ సీ సేల్ నగష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ వస్తే.... కరెంటు ఉండదు..అన్ని పథకాలు బంద్

- కాంగ్రెస్‌తో కష్టాలు తప్ప అభివృద్ధి జరుగదు
- అందుకే అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి
- పరాయి వ్యక్తులను నమ్మి మోసపోవద్దు
- తాండూరును ఆగం చేయద్దు
- రెండు సంవత్సరాల్లో 1670 కోట్ల తో అభివృద్ధి చేస్తున్నా
- మళ్ళీ ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి



బషీరాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కష్టాలు తప్ప అభివృద్ధి ఏం జరుగదని తాండూరు ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం ఆయన బషీరాబాద్ మండలం కోతలాపూర్, దామరచేడ్, నంద్యానాయక్ తండా, జమ్లా నాయక్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామల్లోని ప్రతి ఇంటికి వెళ్లి బీఅర్ఎస్ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జరిగే పరిణామాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రెండు సంవత్సరాల్లో 1670 కోట్లతో తాండూరును అభివృద్ధి చేశానని తెలిపారు.



మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వస్తే ఉచిత విద్యుత్ ఉండదని,కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఉండదని, కాంగ్రెస్ వస్తే రైతుబీమా ఉండదని తెలిపారు. కాంగ్రెస్ వస్తే ప్రజలు సుఖంగా ఉండరని,కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తారని,కాంగ్రెస్ వస్తే పించన్లు తొలగిస్తారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మరోక్కసారి అధికారంలోకి వస్తే అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ నెల 30వ తేదిన జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, నాయకులు బాష్కర్, నవల్గా శంకర్ రెడ్డి, సికిందర్ ఖాన్, గాంగ్వార్, రంగా రెడ్డి అశోక్ గౌతం, ఎంపిటిసి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, పాండురంగా రెడ్డి, భన్సిలాల్, వెంకట్ రెడ్డి, హరిసుధన్ రెడ్డి, శంకర్ నాయక్, సర్పంచులు నర్సి రెడ్డి, వీరారెడ్డి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యువకులకు స్థానం లేదు

- బయటోడు బయటోడే అవుతాడు యువకులంతా ఆలోచించాలి..
- తాండూరు ప్రాంత అభివృద్ధికి రోహిత్ రెడ్డే సరైనోడు..
- బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా దామరచేడ్ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు రమేష్



బీఆర్ఎస్‌లో చేరుతున్న రమేష్.

బషీరాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃకాంగ్రెస్ పార్టీలో యువకులకు స్థానం లేదని బషీరాబాద్ మండలం దామరచేడ్ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ అన్నారు. శనివారం ఆయన తాండూరు,బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాలుగా తాండూరులో ఎంతో మంది లీడర్లను చూశామని తాండూరుపై ఇంత ప్రేమ మరియు ఒక విజన్ ఉన్న నాయకుడిని కేవలం రోహితన్నలో చూశామని అందుకే ఆయన నాయకత్వంలో పని చేసేందుకు పార్టీ లో చేరుతున్నట్టు తెలిపారు. రోహిత్ అన్న స్తానికుడని ఇంటోడుకి ఉన్న ప్రేమ ఉండదని అందుకే బయటోడు బయటోడే అవుతాడు యువకులంతా ఆలోచించి రొహితన్నను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ పథకాలే రోహిత్ రెడ్డిని గెలిపిస్థాయి

- రెండు సంవత్సరాలలో యెనలేని అభివృద్ధి
- బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు



బండపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃతాండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎంతో కృషి చేశారని పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు తెలిపారు.

శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని బండపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని ఆదరిస్తే గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, రూపురేఖలు మారుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

★జడ్పీటీసీ దారాసింగ్



పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃకాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ తెలిపారు. శనివారం పేద్దేముల్ మండల పరిధిలోఆయన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు న్యాయవాది నల్ల ఎల్లా రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శోభా రాణి, మైనారిటీ నాయకులు రియాజ్,మినాజ్,మాజీ ఎంపీటీసీ విద్యా సాగర్‌లతో కలిసి పెద్దేముల్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ.... కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# ప్రజల చూపంత కారు వైపే...

- గ్రామాల్లోకి వచ్చిన ఎంపీ రంజిత్ రెడ్డికి జనం నిరాజనం
- ఎన్నారం, రాంపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ను వీడి బిఆర్ఎస్‌లో చేరికలు



రాంపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్కి కండువా కప్పుతున్న ఎంపీ రంజిత్ రెడ్డి

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 18): గత 60 ఏళ్ల కాలంలో చేయని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని చేసిన ఘనత బిఆర్ఎస్ కే సొంతమని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం కోటపల్లి మండలంలోని ఎన్నారం, రామాపూర్ తదితర గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షు లు అనిల్ తదితరులతో ఎంపీ పర్యటించగా... ఎన్నారం, రాంపూర్ గ్రామాల నుండి మాజీ సర్పంచ్ కొంతమంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎంపీ రంజిత్ రెడ్డి టిఆర్ఎస్ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి



పేదల కష్టాలను తెలుసుకోలేదని, గత తొమ్మిదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను సైతం అభివృద్ధి పరుస్తూ... పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ముందంజలో ఉంచిందన్నారు. పింఛన్ల పెంపు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, రైతు కష్టాలను తొలగించేందుకు ధరణి పోర్టల్ ను రైతుల వద్దకే తెచ్చి పెట్టిన ఘనత తెలంగాణ సర్కార్దన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్, బిజెపి తప్పుడు ప్రచారాలు చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలందరికీ తెలుసని, కేవలం ఎన్నికల్లో కనిపించి మోసం చేసే నాయకులను నమ్మొద్దని అభివృద్ధి చేసి ప్రజల మధ్యన ఉండే నాయకుడికే అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనిల్, మహబూబ్, తలారి రాజు, తదితరులు ఉన్నారు.

## బిఎల్ఓల ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ

- ఈనెల 30న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి వెల్లడి



కలెక్టర్ నారాయణ రెడ్డికి ఓటరు స్లిప్పు అందజేస్తున్న బిఎల్ఓ.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్18)ః శాసనసభ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు, ప్రతి గ్రామంలో బిఎల్ఓల ద్వారా ఓటరు సమాచార స్లిప్పులను అందజేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. బిఎల్ఓలు ఇంటింటికి తిరుగుతూ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్పులను అందిస్తారన్నారు. స్లిప్పుల పంపిణీ వేగవంతంగా చేపట్టి ఈనెల 22 వరకు పూర్తి చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందు కు ఈపిక్ కార్డుతో పాటు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి గుర్తింపుగా పోలింగ్ కేంద్రంలో చూపించి తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఈనెల 30న నిర్వహించే ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.శనివారం జిల్లా కలెక్టర్‌కు ఓటర్ స్లిప్పును బిఎల్ఓ ద్వారా అందించారు.

## జిల్లాలో ఎన్నికలకు అధికారులందరూ సిద్దంగా ఉండేలా చర్యలు

- జిల్లా నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని... ఈ విషయంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి జిల్లాలోని నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... మోడకల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఎన్నికల్లో అక్రమంగా నగదు పంపిణీ, మద్యం, డ్రగ్స్ వంటి ఇల్లీగల్ కార్యక్రమాలు జరగకుండా ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ బృందాలు ఇప్పటి వరకు చేసిన కేసులు, పనులకు సంబంధించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే జిల్లాలో వ్యయపరిశీలకుల బృందంలో తీసుకున్న చర్యలపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 229 ఫిర్యాదులు రాగా వాటికి సంబంధించి సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. కంట్రోల్ రూమ్కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను తెలుసుకున్నారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050కి వచ్చిన ఫిర్యాదులు, ఫోన్ కాల్స్ను పూర్తి సమాచారాన్ని సేకరించారు. స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఓటర్ల అవగాహన, ఓటు ప్రాముఖ్యత తదితర వివరాలు చేపడుతున్నట్లు అధికారులు వివరించగా మరింత అవగాహన కల్పించాల్సిందిగా వారికి సూచించారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్కు సంబంధించి ఇంటింటికీ వెళ్ళి ఇప్పటి వరకు సేకరించిన వివరాలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ చర్చించి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. దీంతో పాటుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్కు 2,419 కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్కు తెలిపారు.ఫారం 12 డి క్రింద 80 సంవత్సరాలు పైబడ్డ, పి డబ్ల్యూ డి ఓటర్లకు ఇంటి వద్ద నుండే ఓటు వేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో ముందుగా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఇంటి వద్ద నుండే ఓటు వేసే సందర్భంలో అన్ని పార్టీల నాయకులకు సమాచారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారిఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ జరిగేలా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఈ విషయంలో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం నోడల్ అధికారులు కొన్ని అంశాలను సమావేశంలో ప్రస్తావించగా అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

## కేఎల్ఆర్ గెలుపు ప్రగతికి మలుపు

- 9 గంటల నుంచి రెండు గంటల వరకు బైక్ ర్యాలీ విజయవంతం
- కే.లక్ష్మారెడ్డికి వేద పండితులతో ఆశీర్వాదం
- కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ స్వచ్ఛందంగా మద్దతు
- కాంగ్రెస్ గెలుపుతో ప్రజలకు విముక్తి
- మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ ); మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి గెలుపు ప్రగతికి మలుపు అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కర్మన్ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, వేద పండితులతో ఆశీర్వాదం తీసుకొని జిల్లెల గూడ పాత గ్రామం నుంచి పలు కాలనీల పై దాసరి నారాయణ కాలనీ మీద నుంచి తిరుమల నగర్ కాలని వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మందమల్లమ్మ చౌరస్తా కర్మన్ఘాట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మీర్పేట్ కార్పొరేటర్లు ఇతర సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు కే ఎల్ ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్పు రావాలి, కాంగ్రెస్ రావాలి

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

తుర్క యంజల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):తెలంగాణ రాష్ట్రం లో అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యాచారం మండలంలో చౌదర్ పల్లి, చింతుల్ల, ధర్మాన గూడ, పెతుల్ల,ఎలిమినేడు, కప్ప పహాడ్, తుర్క గూడ, చెర్ల పటేల్ గూడ, కర్ణం గూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారలతో స్వాగతం పలుకుతూ అడుగడుగునా రంగా రెడ్డికి నీరాజనాలు పలికారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. పేదల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే కాకుండా మహిళలకు 500 రూపాయలకే సిలిండర్, బస్సు లలో ఉచిత ప్రయాణం, నెలకు రెండున్నర వేల పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి అభ్యున్నతి కోసంఅహర్నిశలు కృషి చేస్తుందన్నారు . నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో గుర్తుపై ఓటు వేయాలని కోరారు.తులేఖన్ గ్రామ యువ నాయకులు సత్తు శంశా క్ రెడ్డి ,అతని అనుచరులు మల్ రెడ్డి రంగా రెడ్డి సమక్షం లో చేరారు.ఈకార్యక్రమం లో ఎంపిటిసి నాయిని రాజేందర్ రెడ్డి. ప్రదీప్ రెడ్డి. మస్కు కుమార్. శేఖర్ మామ. రాచర్ల వెంకటేశ్వర్లు. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ్మా తదితులున్నారు.







## మొయినాబాద్ మండలంలో రూ.7.4 కోట్లు పట్టివేత



మొయినాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) ః అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మీదుగా 6కార్లలో రూ.7.4 కోట్లు భారీ మొత్తంలో డబ్బులు తరలిస్తుండగా పోలీసులు పక్క సమాచారంతో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నారు. ఈ భారీ నగదు వివరాలను సేకరించే పనిలో పోలీసు యంత్రాంగం ఉన్నారు.

# పీర్జాదిగూడ పార్క్ స్థలంలో బీఆర్ఎస్ పార్టీ సభ

- పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ఉన్నతాధికారులకు కాంగ్రెస్ పిర్యాదు
- కేసు నమోదు చేస్తామన్న అధికారులు
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి






పీర్జాదిగ పురపాలక సంస్థ కార్యాలయం

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 18): ఎన్నికలలో నిష్పక్షపాతంగా వ్యవహరిం చాల్సిన అధికారులు అధికార పార్టీపై ప్రేమ పూర్వకంగా చూస్తున్నాట్లుగా వ్యవహరిస్తున్నారని పీర్జాది గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ పీర్జాదీగూడ



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని 24వ డివిజన్ మారుతినగర్‌లోని పార్క్ స్థలంలో ఏలాంటి అనుమతులు లేకుండా సమావేశా నిర్వహించారు. దీనిపై స్థానిక ఫ్లైయింగ్ స్క్వాడ్ రత్నంరాజును వివరణ కోరగా పార్క్ స్థలంలో సమావేశం ఏర్పాటుపై తమ వద్ద ఏలాంటి అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్వహించిన సమావేశంపై ఏలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే తమ పరిది కాదని ఎద్దైన ఉంటే రిటర్నింగ్ అధికారిని అడగాలని సూచించారు. కీసర అర్వోను వివరణ కోరగా...

దర్యాప్తు చేసి కేసు నమోదు చేయాలనిస్థానిక అధికారులకు తెలిసినట్లు సమాచారం. అధికారుల వ్యవహార శైలి చూస్తుంటే ఎవరి పక్షాన పనిచేస్తున్నారో అర్ధం కావటంలేదనీ, దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని రవి తెలిపారు. ఏటువంటి అనుమతులు లేని సభకు స్థానిక మేయర్, కార్పొరేటర్లు, పలువురు ప్రజా ప్రతినిదులతోపాటు మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి చమకూర మల్లారెడ్డి హాజరవడం విశేషం. పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.

# హస్తం వైపు అందరి చూపు

★ ఎంసిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 18): బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై వ్యతిరేకత రావడంతో అందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు వైపు చేరుతున్నారని అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలో లక్ష్మాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, భాస్కర్, మల్లేష్, యాదవ్, నరేష్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ సమక్షంలో పార్టీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మర్యాదపూర్వ కంగా ఆహ్వానించారు. నక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ, మిగతా పార్టీలను వీడడానికి ముఖ్య కారణం ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలం కావడం. చదువుకున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వంలోనే చాలా వరకు నష్టపోయిన వారు ఉన్నారన్నారు రానున్న ఎలక్షన్లు తెలంగాణ ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీనీ మంచి మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ ముత్యాలు, అశోక్ చారి, ఉమ్మడి శామీర్‌పేట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సంస్థ మనుగడే ప్రధాన లక్ష్యం కావాలి

- ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి



పీర్జాదిగూడ, మేజర్‌న్యూస్ (నవంబర్ 8): సంస్థ మనుగడే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఉద్యోగి విధి నిర్వహణను అంకితభావంతో పని చేసి ప్రయాణికుల మన్ననలను పొందాలని ఆర్టీసీ సికింద్రాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎస్ భీమ్ రెడ్డి(ఆపరేషన్) తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో టార్గెట్ కు మించి ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మెయింటెనెన్స్ సిబ్బంది, సూపర్ వైజర్లకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలకు చెందిన ఉద్యోగులను శాలువాలతో సన్మానించి నగదు పురస్కారాలతో పాటు ప్రగతి చక్ర అవార్డు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఆర్టీసీ సంస్థపై ప్రయాణికులకు మరింత నమ్మకం కలిగించేలా విధినిర్వాహణ ఉండాలని సూచించారు. డిపో మేనేజర్ కే కవిత మాట్లాడుతు... ఉద్యోగులు తమ పనితీరు, ఆదాయం పెంపొందించడంలో పోటితత్వం పెరగాలన్నారు. ఆర్టీసీలో ప్రవేశ పెట్టిన గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ 100 రోజుల ప్రోగ్రామ్ ను విజయవంతం చేయటం ద్వారా సత్ఫలితాలు వచ్చినట్లు చెప్పారు.. విధి నిర్వహణలో డ్రైవర్ లు సెల్ ఫోను మాట్లాడకుండా విధులు నిర్వహించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా బస్ లో నగలు, నగదు ఉన్న చేతి బ్యాగ్ ను నిజాయితీగా ప్రయాణికురాలికి అందజేసిన కండక్టర్ మహాదేవిని, 30 మంది డ్రైవర్, కండక్టర్, మెకానిక్ సిబ్బందికి ప్రగతి చక్ర అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు శ్రీనివాస్, మహాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవం

- విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): దోమ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాములు నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వివిధ విషయ ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని క్రమశిక్షణతో కూడిన విద్య జీవితాన్ని ముందుకు తీసుకపోతుందని అన్నారు. మరియు చైర్మన్ జ్యోతి గారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తు ఈ పాఠశాల సమయంలోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా ఎం నందిని, సాయి వర్షిత, మండల విద్యాధికారిగా వాణి, జిల్లా విద్యాధికారిగా హరి వర్ధన్ రెడ్డి కలెక్టర్‌గా సుస్మిత, విద్యాశాఖ మంత్రిగా కె.నందిని, తమ యొక్క పాత్రలను విజయవంతంగా నిర్వహించారు.

# ఇంటింటి ప్రచారంలో పైలట్ తల్లి ప్రమోదిని

కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 18): ప్రతిక్షణం ప్రజల మధ్యను ఉంటూ ప్రజా సమస్యలే తన సమస్యగా భావించి పనిచేసే వ్యక్తి తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అని పైలట్ తల్లి ప్రమోదిని రెడ్డి అన్నారు. శనివారం కోటపల్లి మండల కేంద్రంలో ఆమె ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంలో అందరూ వస్తారని ప్రతిక్షణం ప్రజల మధ్యను ఉంటూ సమస్యలు తెలుసుకుని పనిచేసే వ్యక్తిని చూసి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తాండూరు పట్టణంతోపాటు సంబంధిత గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ప్రజలందరూ గమనిస్తున్నారని, గతంలో పాలించిన నాయకులకు, పైలెట్ రోహిత్ రెడ్డి పనితీరును బేరీజు చేసుకొని ప్రజల మధ్యన ఉంటూ పనిచేసే నాయకున్ని గుర్తించి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్, బిజెపి చెప్పే కల్లబొల్లి మాటలు విని ప్రజలు మోసపోవద్దని, అమూల్యమైన ఓటును పనిచేయని నాయకులకు వేసి వృధా చేసుకోవద్దని, ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించే పైలట్ రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట కోటపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కేపాల్‌కు చెందిన సగర సంఘం నాయకులు, కుటుంబసభ్యులు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 18): మండలంలోని అవుశాపూర్ అనుబంధ గ్రామం కేపాల్‌కు చెందిన మేడ్చల్ జిల్లా సగర సంఘం కార్యదర్శి అర్జున్‌సాగర్, రాములు సాగర్, కార్తీక్ సాగర్, నర్సింహ్మా, వారి కుటుంబసభ్యులు దాదాపు యాభై మంది మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి తనయుడు, మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ డా.భద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అవుశాపూర్‌లో శనివారం సాయంత్రం డా.భద్రారెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు దొంకెని బిక్షపతిగౌడ్, వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కొలిచెలిమే వీరేశం, కవాడి కుశలవరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దొళ్ల రమేష్, ఎంపిటిసి కొట్టి గోపాల్‌రెడ్డి, నాయకులు కందకట్ల దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, బాల్ రాజ్, యుసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం..

★ ఏబీబీఎస్ఎస్ పరిగి తాలూకా అధ్యక్షులు నేనవత్ రాహుల్ నాయక్



ఆర్థిక సహాయం అందిస్తున్న రాహుల్ నాయక్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని అఖిల భారత బంజారా సేవా సమితి పరిగి తాలూకా అధ్యక్షుడు రాహుల్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని హన్మానాయక్ తండాలో ఇంటి నిర్మాణం కోసం నేనవత్ లక్ష్మి కుటుంబానికి 20వేలు రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వర్గీయ రవీందర్ నాయక్ మా నాన్న ఆశాలకు అనుగుణంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## మోసాల కెడి(కెసిఆర్) మోడీలను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది

★మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); మోసగాళ్లలైన కెడి కేసీఆర్, ప్రధానమంత్రి మోడీ లను ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెల్లగూడ లో రోడ్డు షోలో మాట్లాడుతూ... మహిళలు ఎక్కువగా హాజరైన ఈ సమావేశంలో మహిళలకు రానున్న రోజుల్లో మంచి రోజులు వస్తాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తామని, తెలిపారు. ప్లాట్ ఇవ్వడంతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇల్లు కట్టు కునేందుకు ఇస్తామని ఆయన తెలిపారు. అదే ఎస్సీ లైతే ప్లాట్ తో పాటు ఆరు లక్షలు ఇస్తామని, ఇల్లు కట్టుకునే వరకు అద్దె ఇంట్లో ఉంటే అద్దె చెల్లించేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తానని పేర్కొన్నారు. దొంగ మాటలు చెప్పిన కేసీఆర్ ను ఇంటికి పంపించవలసిన సమయం ఆసన్నమైందని రేపు 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. చిన్న ఇల్లు ఉంటే అల్లుడు వస్తే ఎక్కడ ఉంటాడాన్న అబద్దాల కోర్ ఇంటికి పోవలసిన సమయం ఆసన్నమైందని, ఆ దొంగను ఇంటికి పంపేందుకు మహిళలంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఉద్యోగాలు ఇస్తామని ఉద్యోగాలు లభించని నిరుద్యోగులకు నెలకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని కనుక అన్ని వర్గాల వారు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది అని అన్నారు. ఈ రోడ్డు షో లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి వివిధ వార్డుల కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు మహిళలు కాలనీవాసులు గ్రామస్తులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

–బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల



షాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) ః రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఎస్ రత్నం సతీమణి ప్రమీల అన్నారు. శనివారం మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల అభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరవేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయాలేదని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఆ ఊసె ఎత్తలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇల్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన పార్టీని బొందపెట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, నాయకులు నారాయణ, రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాము, మాణయ్య, మహేష్, మహేందర్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## సమిష్టిగా బీజేపీ గెలుపు కోసం పాటుపడుదాం బుక్క వేణుగోపాల్







శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) : భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ నివాసంలో భారీయ జనతాపార్టీ రాజేంద్రనగర్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని మీ మద్దతు మాకు కావాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన బుక్క వేణుగోపాల్ అందరి అంతిమ లక్ష్యం భరాతీయ జనతాపార్టీ గెలుపు కోసం కృషి చేయడమేనన్నారు. అందుకు పార్టీలో వర్గ విభేదాలు లేకుండ కలిసికట్టుగా పార్టీ గెలుపుకోసం కృషిచేసి రాజేంద్రనగర్‌లో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతు... బుక్క వేణుగో పాలన్న మన పార్టీకోసం అందరం ఒక్కటై కృషిచే యాలని కార్యకర్తలకు భరోసానిస్తు పిలుని చ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. అన్న మన పార్టీలో ఎవరు గెలిచినా పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి మన కార్యకర్తలకు అండగా వుంటు ప్రజలకు సేవచేయడమే మన లక్ష్యం అందుకు మీకు ఎల్లవేళలా అందుబాటులో సదా మీసేవలో వుంటానని హామీనిచ్చారు. అందరు కృషిచేసి బారతీయ జనతాపార్టీని రాజేంద్రనగర్‌లో నిలతబెట్టాలన్నారు. అనంతరం గొల్లపల్లి బీజేపీ కార్యాలయాన్ని బుక్క వేణుగోపాల్–తోకల శ్రీనివాస్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముట్పూర్ నాయకులు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్18 ) : మండల పరిధిలోని ముట్పూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి ఆధ్దర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లిప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కావలి రాజేందర్, మామిడి రవి, నర్సింహులు, నరసింహారెడ్డి, మాదవరెడ్డి, దామోదర్‌రెడ్డి, కోమటి శ్రీను, తదితరులు పాల్గోన్నారు.

## రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం

బీజేఎంసీ బీఆర్ఎస్ ఆరవ వార్డు ఇంచార్జ్ సుమన్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నాల్గవ సారి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ 6 వ వార్డు ఇంచార్జ్ సుమన్‌గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు సుమన్‌గౌడ్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గతంలో గండిపేట్ మండలంలో మంచినీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే సమయంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలిచిన తరువాత గండిపేట్ మండలంలో ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయాన్ని కల్పించారని గుర్తు చేశారు. దీంతో పాటు ఆడబిడ్డల వివాహానికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కింద సుమారుగా 13 వేల మంది లబ్ధిదారులకు చేకూర్చారని అన్నారు. ఇదే కాకుండా వృద్దులకు, వితంతువులకు ఒంటరి మహిళలకు పింఛన్ వచ్చేలా చేశారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు అనారోగ్యాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కోట్ల రూపాయలు అందించిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు దక్కుతుందన్నారు. ఇలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓ పెద్దన్నలా అందరి అవసరాలను తీరుస్తున్న గొప్ప మనిషి ప్రకాష్‌గౌడ్ అని వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా మరో సారి ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అందెల శ్రీరాములు యాదవ్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

★మాజీ సింగిల్ విండో చైర్మన్ సీనియర్ బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); మహేశ్వరం నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రచార సభలో బాలాపూర్ లో 17వ వార్డులో బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.... బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటి అయ్యాయని వారికి రాజకీయంగా బుద్ధి చెప్పాలి అంటే 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అందేల శ్రీరాములు యాదవ్ కు అవకాశం ఇవ్వాలని కోరారు .భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తూ రాష్ట్రానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని, అందుకే ఈసారి భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నీ ఓడించాలని కోరారు. అదేవిధంగా మీర్పేట్ లో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. మహిళలు హారతించి ఆదరించి ఈసారి అవకాశం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి, పి. సుధాకర్, రామిడీ శేఖర్ రెడ్డి, ఎస్. రవికుమార్, లక్ష్మణ్, రాజు, నగేష్, వికాస్, అర్జున్ గౌడ్, లింగారెడ్డి, వెంకటేశ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఎంపీవో మృతి



గుండె పోటుతో మృతి చెందిన ఎంపీవో పాండునాయక్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 17): గుండె పోటుతో బొంరాస్‌పేట్ ఎంపీవో పాండు నాయక్ శనివారం మృతి చెందారు. మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన శనివారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## జిల్లా లైబ్రరీ చైర్మన్ రాజు గౌడ్
# మాతృ మూర్తి ఇకా లేరు

★ నేడు తాండూరులో అంత్యక్రియలు



తాండూరు,మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ఃవికారాబాద్ జిల్లా లైబ్రరీ చైర్మన్ రాజు గౌడ్ మాతృ మూర్తి శాంత దేవి ఇక లేరు. ఆమె అనారోగ్యంతో శనివారం నాడు మృతి చెందారు. ఆమె అంత్య క్రియలు నేడు ఆదివారం నాడు తాండూరులొ జరుగనున్నాయి.రాజు గౌడ్ తల్లి శాంత దేవి మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజు గౌడ్‌కు ఫోన్‌లు చేసి సంతాపం తెలిపారు.

# వరి కొనుగోలుకు కేంద్రాల ఏర్పాటు

★ మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ఃరైతులు వర్షాకాలంలో పండించిన పంటలను సేకరించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి వీరస్వామి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కుల్కచర్ల మండల పరిధిలో కుల్కచర్ల 2సెంటర్లు, బండవెల్కిచర్ల, సాల్వీడు, ముజాహిద్ పూర్ 2 సెంటర్లు, అంతారం, తిర్మలాపూర్, చౌడాపూర్ మండల పరిధిలో చౌడాపూర్, చాకల్ పల్లి, కల్మన్ కాల్వ, మల్కాపూర్, మరికల్, కొత్తపల్లి, అడవివెం కటాపూర్, వీరాపూర్ గ్రామాలలో మొత్తం 17 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## వికారాబాద్ పట్టణంలో జోరుగా
## కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃసాధారణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు ఎంఐజి కాలనీలలో గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించండి

- ఎమ్మెల్యే సతీమణీ డా.సబితా ఆనంద్
- బంటారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన డా.సబితా ఆనంద్



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణీ సబితా.

బంటారం,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃమన సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న డాక్టర్ మెతుకు ఆనంద్‌ను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణీ డా.సబితా ఆనంద్ కోరారు.శనివారం ఆమె బంట్వారం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ మొదటి క్రమ సంఖ్యలోని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

- ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్



పోలీసులు స్వాదీనం చేసుకున్న ఇసుక ట్రాక్లరు

బషీరాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్18): అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండూ ట్రాక్టరను సీజ్ చేసినట్లు బషీరాబాద్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.శనివారం ఉదయం4:00 సమయంలో ఎక్మాయి శివారులోని మెడుగా వాడుక కాలువ నందు అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు బషీరాబాద్ పోలీసు వారు వెళ్లి చూడగా దామరచెడు గ్రామానికి చెందిన శాంత్ కుమార్, సురేష్ ఇద్దరు వ్యక్తులు తమ ట్రాక్టర్లో ఇసుకను నింపుకొని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.అట్టి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి వారిద్దరిపై బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## రుక్మాపూర్ గ్రామంలో ప్రచారంలో
# దూసుకపోతున్న బిఆర్ఎస్



రుక్మాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రమేష్.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్18)ఃపెద్దేముల్ మండల పరిధిలోని రుక్మా పూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ....ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రుక్మా పూర్ గ్రామంలో చాలా అభివృది చేశారని,రోడ్లు మురుగు కల్వాలు మిషన్ కాకతీయలో గ్రామంలోని రెండు చెరువులు,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీరు అందించారని,కేవలం రెండు సంవత్సరాలలో నే ఇంత అభివృద్ధి జరిగింది.మళ్ళీ అధికారం లోకి వొస్తే తాండూరు నియోజక వర్గంలో నీ అన్ని గ్రామాల రూపు రేఖలు మారుస్తారు అని, కావున కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్ రెడ్డి నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఆయన వెంట గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌కు ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ రాంరెడ్డి రాజీనామా



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 18): ది ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సిఎస్) చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి బీఆర్ఎస్‌కు శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్‌కు అందించారు. తన వ్యక్తిగత కారణాల వల్లనే రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

## ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా.చెన్నకేశ మల్లేష



ఓటరు అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డా.చెన్నకేశ మల్లేష

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 18): ఓటు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకుకొని, సద్వినియోగం చేసుకోవాలని అనురాగ్ యూనివర్సిటీ ఎస్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ మల్లేష అన్నారు. మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో శనివారం అనురాగ్ యూనివర్సిటీ ఎస్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై అవగాహన, ఓటరు అవగాహనపై వాలంటీర్ల ర్యాలీని డాక్టర్ చెన్నకేశ మల్లేష ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## కేంద్రీయ విద్యాలయలో
## నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**593 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు**



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(నవంబర్, 18): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎఫ్‌సినగర్‌లో గల కేంద్రీయ విద్యాలయంలో శనివారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని వెంకటాపూర్ నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి 593 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ ఆస్పత్రి సీఈఓ నీలిమ, భరత్‌రెడ్డి, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఇండియా' ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



ఇండియా ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 18): వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం జరిగే ఫైనల్ పోరులో భారత జట్టు గెలుపొందాలని విద్యార్థులు ఆకాంక్షించారు. శనివారం మండల పరిధిలోని తుంకిమెట్ల శ్రీ విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు ఇండియా ఆకారంలో ప్రదర్శనతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేఖర్, ఉపాధ్యాయులు కురుమయ్య, లలిత, మాధవి, అర్చన, జ్యోతి, శ్రావణి, ఆలవేలు తదితరులు పాల్గొన్నారు.

# భారాస,బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమి లేదు

●భారాసను గద్దె దించాలి ●సేవ చేసి మీ రుణం తీర్చుకుంటా..

● మరో మణికొండగా తయారు చేస్తా కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 18):ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని,అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కోరని బాల్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్,సులేమాన్ నగర్ డివిజన్లలో రోడ్ షో పాటు పరిసర బస్తీలలో ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను పలుకరించారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరిస్తూ...హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.అంతకుముందు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు.వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కస్తూరి నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...నాకు ఊహ తెలిసేసరికి ప్రజల మధ్యలో ఉన్నాను..ఆ దేవుడు అశేష ప్రజానీకాన్నే నా కుటుంబ సభ్యులుగా ఇచ్చాడని భావించాను..నేను ఇప్పుడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందు నిలబడ్డాను..నేను మీ బిడ్డను,ఆశీర్వదించండి..సేవ చేసి మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు.అన్ని వర్గాల అభ్యున్నతే తమ పార్టీ ధ్యేయమన్నారు.ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన భారాస సర్కారు ఏ ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తుంటే బాధేస్తోందన్నారు.ప్రస్తుత పాలకులు చెప్పినట్లు నగరం ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు.ఈ సారి కాంగ్రెస్కు అవకాశం ఇస్తే కావాల్సినంత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.



ప్రజలు ఆలోచించి తమకు ఓటు వేయాలని కోరారు.రాక్షస పాలన అంతమొందించేందుకు అన్ని శక్తులు ఏకమై కదలాలని సూచించారు.కేసీఆర్ను గద్దెదించేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.భారాస హయాంలో అప్పులే తప్ప ఎవరికీ ఒరిగిందేమీ లేదన్నారు.అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అందిస్తామన్నారు.భారాస పదేళ్ల పాలనలో పేదలకు ఒరిగిందేమిలేదని, కేసీఆర్ ఏనాడూ ప్రజలకు అందుబాటులో లేరన్నారురాష్ట్రంలో కూడు, గుడ్డ, నీడకు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్న భారాస ముందుచూపు లేమి వల్లే రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్దే అన్నారు.ఆరు గ్యారంటీలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని,భారాస వైఫల్యాల గురించి వివరించాలని కస్తూరి నరేందర్ ముదిరాజ్ కోరారు. డబ్బు, మద్యంతో భారాస మభ్యపెట్టాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలు అమలు పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేఎస్ దయానంద్,పార్టీ నాయకులు నర్సింగరావు, నారాయణ,కోరని శ్యామ్, మన్నే నర్సింగరావు,కిరణ్ యాదవ్,ఉమామహేశ్వరి,అంశమ్మ,జాన్సీ,వినోద్ చారి ,పెండ్యాల శ్రీధర్,కోరని నరేందర్ ,కోరని కుమార్ ,నాగమణి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు

★ మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); గత పది సంవత్సరాల నుండి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజలంతా చాలా సుఖసంతోషాలతో ఉన్నారని ఇది ఇలాగే కొనసాగాలి అంటే రానున్న ఎన్నికలలో భారత రాష్ట్ర సమితికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని సబిత రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాఘవేంద్ర కాలనీ మహేంద్ర ఎలైట్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ఆమె మాట్లాడారు.... ఈ సందర్భంగా బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏకగ్రీవంగా సబితా ఇంద్రారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు వారి మద్దతుకు సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు గౌడ్, కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్ధల లార్డ్స్ బీరప్ప, కోఆక్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు దీప్లాల్ చౌహన్, రాజ్ కుమార్, అంజయ్య, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగాలంటే సబితమ్మ తోనే సాధ్యం

★బాలాపూర్ ఉపాధ్యక్షుడు తిమ్మని గిరీష్



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); బాలాపూర్ 15వ డివిజన్ పాత గ్రామంలో గడప గడపకు కారు గుర్తుకు ఓటు వేసి సబితమ్మ ను గెలిపించాలని కోరుతూ తిమ్మిని గిరీష్ ఆధ్వర్యంలో ప్రచారం. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత గ్రామంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ కాంటెస్ట్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్ ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్ కు ఓటు వేస్తే మతకల్లోలాలు కర్ఫ్యూలు మొదలవుతాయని తెలియజేశారు. తెలంగాణ 20 ఏళ్లు వెనక్కు వెళ్లే ప్రమాదం ఉందని అభివృద్ధి జరగదని అభివృద్ధి పూర్తిగా కుంటు పడుతుందని అన్నారు. అందుకే నిరంతర అభివృద్ధి జరగాలంటే మంత్రి సబిత ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని మరొకసారి సబితా ఇంద్రారెడ్డికి ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీ తో గెలిపించాలని గడప గడపకు ప్రచారం ప్రజలకు తెలియజేశారు. ప్రజలందరూ మళ్లీ సబితమ్మ ను గెలిపించుకుంటామని మనస్ఫూర్తిగా చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బాబు, ఎం. రాజు, జె. బాబు, సిహెచ్ తుల ఆనంద్, సురేష్, శివ, కిరణ్, అనిల్, శ్రీకాంత్, నాగార్జున, బాలరాజు, సుధీర్, శ్రీనివాస్, మోహన్, అశోక్, సునీల్, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చాట్పూజ

గండిపేట్, మేజర్న్యూస్ (నవంబర్ 18): ఉత్తరాదిలో ఘనంగా నిర్వహించే చాట్ పూజ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్తరాది భక్తులు ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం 10 గంటల వరకు చాట్ పూజ సమితి హైదర్షాకోట్ వారు నిర్వహిస్తున్నారని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు క్షత్రియ అగ్నికుల మెహదీపట్నం ప్రాంతానికి చెందిన వారు దేవాలయ ప్రాంగణంలో వనభోజన కార్యక్రమాన్ని మధ్యాహ్నం నుంచి ప్రారంభిస్తున్నారని కమిటీ సభ్యులు వెల్లడించారు.

## రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్రెడ్డి చిత్రాన్ని పచ్చబొట్టు పొడిపించుకున్న కార్యకర్త మధునాయక్



గండిపేట్, మేజర్న్యూస్ (నవంబర్ 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్రెడ్డిపై అభిమానంతో ఓ అభిమాని పచ్చబొట్టు పొడిపించుకున్నాడు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ తరపున బరిలో దిగుతున్న తోకల శ్రీనివాస్రెడ్డి చిత్రాన్ని పచ్చబొట్టుగా మధునాయక్ అనే కార్యకర్త పొడిపించుకున్నాడు. ఈ సందర్భంగా మధునాయక్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గం తరపున పోటీ చేస్తున్న తోకల శ్రీనివాస్రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు. ఆయన నియోజకవర్గం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తారని తెలిపారు. ఈ సారి ఆయనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తోకల శ్రీనివాస్రెడ్డిపై అభిమానంతో పచ్చబొట్టు పొడిపించుకున్నానని, తనకు ఎంతో సంతోషంగా ఉందని వివరించారు.

### రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం : అభిలాష్రెడ్డి, అమరేందర్రెడ్డిలు



గండిపేట్, మేజర్న్యూస్ (నవంబర్ 18) : రాబోయే ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీకే ఓటు వేసి గెలిపిస్తామంటూ ముందుకు వస్తున్నారని బీజే ఎంసీ బీజేపీ ఉపాధ్యక్షులు అభిలాష్రెడ్డి, నాయకులు సింగిరెడ్డి రామకృష్ణారెడ్డి, అమరేందర్రెడ్డిలు అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 3, 15 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం కేసీఆర్ మోసకారి మాటలు, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్లతో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్రెడ్డి, నవీన్గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీగల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి గెలుపు కై ఇంటింటి ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18); మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం నాడు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సబితా ఇంద్రారెడ్డి గెలుపు కోసం ప్రచారం. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పలు కాలనీలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం శనివారం ముమ్మరంగా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో సంక్షేమ పథకం అందుతుందని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసిన సబితా ఇంద్రారెడ్డి నీ గెలిపించుకుందామని కోరారు. ప్రజలందరూ భారీ మెజార్టీ తో గెలిపించుకోవాలని అన్నారని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, వేపిస్తామని తెలిపారు. ఇట్టి ప్రచారంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు వార్డు బూత్ ఇన్చార్జీలు జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సోషల్ మీడియా ఇన్చార్జి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభిమానులు ఓటర్లు తప్పకుండా ఈసారి ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డికే తమ సంపూర్ణ మద్దతు అందజేస్తామని వారికి హామీ ఇచ్చారు.



గండిపేట్, మేజర్న్యూస్ (నవంబర్ 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ పద్మావతి పాండు ఆధ్వర్యంలో మేయర్ బుర్ర మహేందర్గౌడ్ ప్రచారం చేశారు. ప్రజలు బీఆర్ఎస్పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కేసీఆర్‌తోనే మైనార్టీల సంక్షేమమం – హోంమంత్రి మహముద్‌అలీ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమవుతుందని హోంమంత్రి మహముద్‌అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని రెడ్‌రోసీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రి మహముద్‌అలీ పాల్గొని మాట్లాడారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మంచి మనస్సుగల వ్యక్తి అని, ప్రజలకోసం పరితపించే ఇలాంటి వ్యక్తులను ఆదరించి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు మైనార్టీల సంక్షేమానికి పెద్దపీత వేశారన్నారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషితో నియోజకవర్గంలో నాగులపల్లిలో గురుకుల పాఠశాల, షాద్‌నగర్ షాదీఖానాకు రూ.50లక్షలు, కొందుర్గు రూ.20లక్షలు, చౌదరిగూడ రూ.25లక్షలు, నిర్దవెల్లి రూ.20లక్షలు, స్మశానవాటిక ప్రహరీగోడలు ఫరూఖ్‌నగర్ రూ.50లక్షలు, నిర్దవెల్లి రూ.20లక్షలు, మొగిలిగిద్ద మైనార్టీ భవనం ప్రహరీగోడ రూ.20లక్షలు, ఫరూఖ్‌నగర్‌ఈద్గా ప్రగతికోసం రూ.43లక్షలు, 34మందికి ఎబ్రాడ్ స్కాలర్‌షిప్ ఒక్కొక్కరికీ రూ.20లక్షలు, నియోజకవర్గంలో 2065మంది మైనార్టీ యుతులకు షాదీముభారక్, జేపీ దర్గా మాస్టర్‌ప్లాన్‌కోసం రూ.50కోట్లు మంజూరు చేయించారన్నారు. మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్న అంజయ్యయాదవ్‌ను ఆదరించి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ మసిఉల్లాఖాన్, మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, సయ్యద్ ఇబ్రహీం, సయ్యద్ సాధిక్, సర్వర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే.. కష్టాలు తప్పవు..

## -ప్రజలకు ఉపయోగపడే నాయకులకు ఓటెయ్యండి -అబద్దాల మాటలకు మోసపోవద్దు
## -కారు గుర్తుకు ఓటేసి.. భారీ మెజార్టీతో గెలిపించండి -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





యాచారం, ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ ( నవంబర్ 18) ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలు తప్పవని.. ప్రజలందరూ ఆలోచించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలంలోని గడ్డ మల్లయ్య గూడ. గునుగల్. మంచాల మండలంలో ఆగపల్లి. కాగజ్ ఘట్. జాపాల అస్మత్పూర్ చాంద్ ఖాన్ కూడా ఆరుట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల చౌరస్తాలో మాట్లాడుతూ 9 సంవత్సరాలు జరిగిన అభివృఎద్ధిని ప్రజలకు వివరించారు. ఏదైనా ప్రజలకు న్యాయం జరిగిందంటే అది కెసిఆర్ నాయకత్వంలోనే అభివృఎద్ధి జరిగిందన్నారు. దేశంలో కాంగ్రెస్ బిజెపి పార్టీ లు ప్రజలకు ఏమి అభివృఎద్ధి చేశాయని ఆయన ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ నాయకత్వంలో ఎంతో అభివృఎద్ధి ఎమ్మెల్యేగా చేశానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 50 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలని ఆయన సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వచ్చేది లేదు చచ్చేది లేదని ఎద్దేవ చేశారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చెయ్యొద్దని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృఎద్ధి వైపు బాటలుగా వేసిందని సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు. డ్రైనేజీ సమస్యలు లేకుండా అభివృఎద్ధి జరిగిందన్నారు. మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని వాగ్దానం చేశారు. రైతులకు. రైతుబంధు. రైతు బీమా వస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అమలు చేస్తుందని కాంగ్రెస్ బిజెపిలకు సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాలలో కెసిఆర్ పెట్టిన సంక్షేమ పథకాల పైన చర్చలకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. దేశంలో బిజెపికి సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రావడం పగటి కలలేనని ఆయన ఎక్కువ చేశారు. కెసిఆర్ వైపు రాష్ట్ర ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గడ్డ మల్లయ్య గూడెం మాజీ సర్పంచ్ నర్రె మల్లేష్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చనిపోవడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కార్యకర్తలు నాయకులు కన్నీటి నివాళులర్పించారు. అభివృఎద్ధికి ఆకర్షితులై ముక్కునూరు గ్రామం నుండి 50 మంది వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వారికి గులాబీ శాలువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్. జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి .సర్పంచ్ ఇందిరా శ్రీనివాస్. ఉప సర్పంచ్ బీమ్ యాదవ్. సర్పంచులు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఆమనగల్లులో 15 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు : శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 18 : ప్రజలు నిర్భయంగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో .అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పారా మిలటరీ, సిఐఎస్ఎఫ్ స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. పట్టణంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా ఆమనగల్లు పురవీధుల్లో కవాతు చేశారు. అనంతరం డిసిపి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 15 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన కోరారు. అభ్యర్థులు ఎవరైనా మద్యం, డబ్బులు పంపిణీ చేసిన ప్రజలు తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని డీసీపీ తెలిపారు. ఆమనగల్లు కు సంబంధించి అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డిని స్పెషల్ అధికారిగా సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర నియమించినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలిఆయన సూచించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఈ నెంబర్కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. 9490612459 కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట షాద్నగర్ ఏసిపి రంగస్వామి, ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం నాయక్, ఏ ఎస్ ఐ యాదయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# శంకర్ ..శంకర్.. జోరుగా ప్రచారం

★భారీగా జన సమీకరణ గ్రామాలలో

★కాంగ్రెస్ ను గెలిపించాలని మహిళలను కోరుతున్న జడ్పిటిసి తాండ్ర విశాల.

★ అందరివాడు శంకర్ అంటున్న మహిళలు కార్యకర్తలు







కేశంపేట్ మేజర్ న్యూస్ (నవంబర్ 18) : మండల పరిధిలోని లేమామిడి గాంధీ శంకరపల్లి ,తుర్కలపల్లి, నిడుద వెల్లి, లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా గ్రామాలలో మహిళలు కార్యకర్తలు నాయకులు శంకర్ వచ్చాడు శంకర్ వచ్చాడు కష్టాలు తీర్చుతాడు మనవాడు అందరివాడు అంటూ ఉత్సాహంగా జోరుగా జన సమీకరణతో ప్రచారం సాగుతుంది. గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ గ్రామ సర్పంచ్ బాలకృాఎష్ణయ్య ఇంటిముందు ప్రచార సమావేశం నిర్వహించారు .భారీగా మహిళలు కార్యకర్తలు ఉత్సాహంగా వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ హామీల గురించి వివరించారు. మహిళలు చప్పట్లతో ఆహ్వానించారు సంతోషం వ్యక్తపరిచారు గెలిపిస్తామని మాట ఇచ్చి ర్యాలీగా శంకర్ తో తరలినారు.తురకలపల్లి గాంధీ శంకరపల్లి : లో మహిళలు కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు.నిడుద వెల్లి : లో ఎన్నికల ప్రచారం లో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వీర్లపల్లి శంకర్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పూజలు చేసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో శంకర్ మాట్లాడుతూ ... ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది పేదల కష్టాలు తీరబోతున్నవి అని అన్నారు. పెద్ద ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వై యాదయ్య యాదవ్ శ్రీధర్ రెడ్డి భాస్కర్ గౌడ్ బాలాజీ ,శ్రీనివాస్ గౌడ్ ,ప్రకాష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదల కష్టాలు దూరం

## – మాజీ ఎంపీ మంద జగన్నాథం



ఆమనగల్లు మేజర్ న్యూస్ నవంబర్ 18 బడుగు బలహీన వర్గాల అభివృఎద్ధి, పేదల కష్టాలు కాంగ్రెస్ పార్టీతోనే దూరం అవుతాయని నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం చెప్పారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో వెంకటేశ్వర కాలనీలోఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల అభివృఎద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన వివరించారు. పేదల కష్టాలు దూరం చేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని తీర్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మానయ్య, జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్ నాయకులు అబ్దుల్ ఖాదర్, ఖాదర్ ఖాద్రి, అప్పం శ్రీను, శివలింగం, అలీం, శ్రీకాంత్, ఫరీద్ రహీం, కరీం, మహేష్, బాబా, బాల మైసయ్య, యాదయ్య, శ్రీధర్ నాయక్, రవీందర్ నాయక్, సురేష్ నాయక్ ,మల్లేష్ నాయక్ పాల్గొన్నారు.

# మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటే

-కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు ఓటు వేసినట్లే.! -ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి రాజేంద్రనగర్ ను బీఆర్ఎస్ కు అప్పగించే కుట్ర..

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోంది.. -బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది :భాజపా అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి







రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 18):కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని రాజేంద్రనగర్ భాజపా అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు బాపూరావు ఆద్వర్యంలో శివరాంపల్లి, రెడ్డి కాలనీ,హనుమాన్ నగర్,గాంధీనగర్, రాజేంద్రనగర్,ఉప్పరపల్లి తదితర బస్తీలలో రోడ్ షో తో పాటు ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు నీరాజనాలు పలికారు. ప్రతి బస్తీలలో ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. జయహో శీనన్న అంటూ నినదించారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అంతకుముందు శంషాబాద్ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు భాజపా అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...2026 లో జరిగే డీలిమిటేషన్ లో అసదుద్దీన్ ఓవైసీ, సీఎం కేసీఆర్ కలిపి శా పురం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు ఒప్పందం జరిగిందని తెలిపారు.బీఆర్ఎస్ ,కాంగ్రెస్ ,ఎంఐఎం పార్టీల డిఎన్ఏ ఒకటే అని..అవినీతిని కక్కించే వరకు వదిలిపెట్టమన్నారు.మజ్లిస్‌ను ఎదుర్కొనే సత్తా బీజేపీ పార్టీకే ఉందన్నారు.ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజేంద్రనగర్ ను బీఆర్ఎస్ కు అప్పగించే కుట్ర చేస్తున్నయ్.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే...అందుకు ప్రతిఫలంగా 2026లో ఎంఐఎంకు అప్పగించేలా ఒప్పందం కుదిరింది.ప్రజలారా...ఆలోచించండి...మీకోసం ప్రశ్నించే గొంతుకగా మారిన తోకల శ్రీనివాస్ రెడ్డి ను కాపాడుకుంటారా?... పిసికేసు కుంటారా?...అంతిమ నిర్ణయం మీదే... మీకోసం కొట్లాడుతున్న బీజేపీకి మద్దతివ్వాలని కోరారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు భూకబ్జాలు, అవినీతికి పాల్పడటం తప్ప చేసిందేమీ లేదన్నారు. పొరపాటున ఆ రెండు పార్టీల్లో ఎవరు గెలిచినా ప్రజల రక్తం తాగుతారని అన్నారు. ఓడిపోతాననే భయంతో ఒవైసీ వద్దకు పోయి మోకరిల్లి పచ్చ జెండా పట్టుకున్నారని ఎద్దేవా చేశారు.పొరపాటున బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే బొట్టుపెట్టుకుని కంకణం కట్టుకుని తిరిగే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటు బ్యాంకుగా మారి పువ్వు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్ధి చెప్పాలని సూచించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్, ఎంఐఎం ఆరాచకలు పోవాలంటే బీజేపీ పార్టీ ఎమ్మెల్యే రావాలన్నారు.తెలంగాణలో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆ మూడు పార్టీల డిఎన్ఏ ఒక్కటేనని, హిందూ వ్యతిరేకత వాటి విధానమని ధ్వజమెత్తారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేసినా అది కాంగ్రెస్ కు వేసినట్టేనని, కాంగ్రెస్ కు ఓటు వేసినా బీఆర్ఎస్ కు వేసినట్టేనని, ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే మజ్లిస్ ఆధిపత్యానికి ఓటు వేసినట్టేనని స్పష్టం చేశారు.ఈ మూడు పార్టీలు ఎన్నికల తర్వాత ఒక్కటవడం ఖాయమని జోస్యం చెప్పారు.కుటుంబ, రాచరిక పార్టీలకు, అవినీతి ప్రభుత్వాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడే శక్తి ఒక్క బిజెపికి మాత్రమే ఉందని ఆయన తేల్చి చెప్పారు.ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హిందువులంతా ఐకమత్యంగా ఉండి అప్రమత్తం కావాలన్నారు.బీజేపీకి ఓటు వేస్తే హిందువులకు మేలు జరుగుతుందన్నారు.రాజేంద్రనగర్ ప్రజలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిందేమీ లేదు..భూకబ్జాలు చేయడం, అవినీతికి పాల్పడటం తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని తీవ్రంగా విమర్శించారు. తొమ్మిదన్నరేండ్ల పాలనలో దళితులు, రైతులు,నిరుద్యోగులు ఇలా అందరినీ బీఆర్ఎస్ సర్కారు మోసం చేసిందని ఆయన ఆరోపించారు.ఈసారి తెలంగాణలో వచ్చేది బిజెపి సర్కారేనన్నారు.రాజేంద్రనగర్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మూడు పర్యాయాలు గెలిపిస్తే అభివృద్ధి చేయకపోగా ఉన్నదంతాదోచుకతిన్నాడని మండిపడ్డారు.ప్రతి ఒక్కరూ ఓటు బ్యాంకుగా మారి పువ్వు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్ధి చెప్పాలని కోరారు.తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతోందని తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.బీఆర్ఎస్ అట్టర్ ఫ్లాప్ అయిందని, ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమవుతుందని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కొమురయ్య,పి.మల్లేష్ యాదవ్,సామ నరేందర్ రెడ్డి,హరికిషన్ జి , సోల్కర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, మల్లేష్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, ఇంద్రారెడ్డి,రాజశేఖర్, సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్వాడిల మద్దతు సబితాఇంద్రారెడ్డికే



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు18): రాజస్థాని ఛత్రియ సమాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరం పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి తో కలిసి హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు..మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...భారతదేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు మహేశ్వరం నియోజకవర్గము నిలయంగా మారిందని,అందరూ అన్నదమ్ముల వలె ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో దేశంలోని వ్యాపార,వాణిజ్య సంస్థలే కాకుండా ఫ్యాక్స్ కాన్, అమెజాన్,మలాబర్ గోల్డ్ లాంటి జాతీయ,అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి సంస్థలకు నిలయంగా మారిందన్నారు.రాజస్థాని సమాజ్ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎన్నికల అనంతరం సమాజ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తామన్నారు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఈవిఎం లో 3 నంబర్ లో ఉండే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారంతా సబితమ్మకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డి ని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకువెళ్తుందని పేర్కొన్నారు. సబితమ్మకు మద్దతు తెల్పిన రాజస్థాని సమాజ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# కారు ప్రచారంలో జోరు

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్18):జల్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం జోరుగా సాగుతుంది.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో శనివారం జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.మంత్రి సబితమ్మతోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.సంక్షేమ పథకాలు,అభివృద్ధి కొనసాగాలంటే మరొక్కసారి మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్,మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్, నవపేట్ ఆంజనేయులు,భాస శంకర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

▶▶ బీజేపీ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ▶▶ బిఆర్ఎస్‌కు భారీ షాక్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 18): బీజేపీతోనే మహేశ్వరం అభివృద్ధి సాధ్యమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామ పరిధిలోని ఎం.బి . తాండా నుండి బిఆర్ ఎస్ నాయకులు దేవేందర్ నాయక్ 100 మంది అనుచరులతో కలిసి బిఆర్ ఎస్ పార్టీ నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన ప్రజలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు అన్నీ వాళ్ల పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసుల సురేష్, పాండు నాయక్, హనుమంత్ నాయక్,కిషన్ నాయక్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి



మహేశ్వరం,మేజర్ న్యూస్ (నవంబరు18): యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించిన రాజు గల్లూరి.శనివారం గట్టుపల్లి శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది కాంగ్రెస్ పార్టీలను మేనిఫెస్టోకు పూజలు నిర్వహించి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ టీం అనిరుప్ రెడ్డి కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రకాష్ నాయక్ రమేష్ శివా మహమ్మద్ రాహుఫ్ తిరుపతి రెడ్డి రాశుల కృష్ణయ్య బొల్లు కుమార శుత్తి శీను శివకుమార్ మల్లేష్ మన్నాన్పల్లి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు